ఆంధ్రజ్యోతి ఆంధ్రజ్యోతి
14 MAY 2018



నైటెంగిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నర్సులు.

### ఘనంగా
## నైటెంగిల్ జయంతి వేడుకలు

**యానం, మే 13:** ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలు, సాంఘిక సంస్కర్త ఫ్లోరెన్స్ నైటింగిల్ జయంతిని యానాం ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఆసుపత్రి నర్సులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యానాం వృద్ధాశ్రమంలో అన్నసమారాధన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నర్సులు సేవాదృక్పథాన్ని అలవరచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏడీ కాశి సత్యనారాయణ, మేట్రిన్ జానకిబాయ్ తదితరులు పాల్గొన్నారు.



డంపింగ్‌యార్డు పొగతో కమ్ముకున్న రహదారి.

## డంపింగ్ యార్డ్ పొగతో ప్రజలకు ఇబ్బందులు

**కనకాలపేట(యానాం) మే 13:** యానాం జాతీయ రహదారిని ఆనుకుని కనకాల పేటకు వెళ్లే బ్లడ్‌బ్యాంక్ రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన ఈ డంపింగ్ యార్డులో పరిసర ప్రాంతాల్లోని చెత్తా చెదారాన్ని ఇక్కడ వేస్తారు. అయితే డంపింగ్ యార్డు పరిధిలో కనీస చర్యలు చేపట్టకపోవడం, ఎప్పుడు పడితే అప్పుడు వ్యర్థాలను తగలబెట్టడంతో పొగవల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పొగవల్ల రహదారులు కనిపించక వాహనదారులు సైతం తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అంబేద్కర్‌కు ఘననివాళి

**మెట్టకూరు(యానం)మే 13:** యానం శివారు మెట్టకూరు ఆదిఆంధ్రపేటలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గ్రామ ప్రతినిధి కోరుకొండ బాలకృష్ణ జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామపెద్ద ఇసుకపట్ల పాపారావు, పెనుమాడి సత్యనారాయణ, కోరుకొండ మాణిక్యాలరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకలకు సంబందించి ప్రధాన కార్యక్రమం ఈనెల 19న నిర్వహిస్తునట్టు ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు ఎలిపే రామకృష్ణ, దడాల సూర్యనారాయణ, వడ్డీ విజయభాస్కర్, పాము సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మెట్టకూరి గ్రామ ప్రతినిధులు

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**మెట్టకూరు(యానాం) మే 13:** పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు 54వ పుట్టినరోజును పురస్కరించుకుని మెట్టకూరు ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీలలో ఆదివారం నుంచి రెండో రౌండ్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంటును మంత్రి మల్లాడి కృష్ణారావు ప్రారంభించిన సంగతి విదితమే. యానాం, పరిసర ప్రాంతాల నుంచి సుమారు 70 జట్లు ఈ పోటీల్లో పాల్గొనగా గత వారం రోజులుగా మొదటి రౌండ్ పూర్తయింది. ఆదివారం నుంచి రెండో రౌండ్‌లో భాగంగా క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి.

ఈనాడు 14 MAY 2018

# తొలగని బాలారిష్టాలు

- యానాం ఒబిలిస్క్ టవర్‌కు సంరక్షణ కరవు
- మౌలిక వసతులులేక సందర్శకుల ఇబ్బందులు

గిరియాంపేట(యానాం), న్యూస్‌టుడే: యానాం ఒబిలిస్క్ టవర్ ప్రారంభమైనా బాలారిష్టాలు తొలగడంలేదు. భారీ కట్టడం నిర్మించినా దీనికి సరైన సంరక్షణ, ఇక్కడ మౌలిక వసతులు లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న సందర్శకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



యానాం ఒబిలిస్క్ టవర్ పరిసరాల్లో దట్టంగా పెరిగిన ముళ్లపొదలు

ప్రపంచ ప్రఖ్యాత కట్టడం ప్యారిస్‌లోని ఐఫిల్ టవర్ నమూనాలో యానాంలో ఒబిలిస్క్ టవర్ నిర్మించారు. రిలయన్స్ సంస్థ పారిశ్రామిక సామాజిక బాధ్యత నిధులు రూ. 27 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించగా అనుబంధ పనులు, నిర్వహణ పుదుచ్చేరి ప్రభుత్వం చేయాల్సి ఉంది. 2015 జనవరిలో అప్పటి లెఫ్టినెంట్ గవర్నర్ అజయ్‌కుమార్‌సింగ్, ముఖ్యమంత్రి ఎన్.రంగసామి సంయుక్తంగా ఈ టవర్‌ను ప్రారంభించారు. నిర్మించి అయిదేళ్లు పూర్తయినా ఇంతవరకు టవర్ వద్ద నిర్మించిన మరుగుదొడ్లకు నీటిసదుపాయం కల్పించడంలో యానాం ప్రజాపనుల శాఖ విఫలమైంది. దీనితో సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక నేలలో నిర్మించి, తర్వాత మట్టి మార్చినా ముళ్ల చెట్లు ఈ ప్రదేశంలో విపరీతంగా పెరిగిపోతున్నాయి. నిధులు కొరత, నిర్వహణకు తగిన సిబ్బంది లేకపోవడంతో పగలు పశువుల సంచారం, రాత్రి సమయంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. టవర్ ఎదురుగా ఫౌంటైన్లు, వివిధ ఇతర కట్టడాలు, పచ్చదనం అభివృద్ధి కోసం రూ. 18 కోట్ల వ్యయంతో కేంద్ర పర్యాటక శాఖకు ప్రతిపాదనలు పంపారు. దీని నిమిత్తం రూ. 12 కోట్లు మొత్తాన్ని కేంద్ర పర్యాటక శాఖ విడుదల చేసింది. 2014లో ఈ నిధులను అప్పటి కేంద్ర మంత్రి చిరంజీవి మంజూరు చేయగా వీటిని ఖర్చు చేసేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ గత నెలలో మాత్రమే ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికైనా కట్టడం వద్ద అనుబంధ పనులు జరిగితే వచ్చే సందర్శకులకు పూర్తి సంతృప్తి మిగులుతుంది. లెఫ్టినెంట్ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో చేపట్టాల్సిన టెండర్ల ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని అసిస్టెంట్ ఇంజినీర్ దారా సుబ్బరాజు తెలిపారు. పనులు మొదలైతే సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్నారు.



అసంపూర్తిగా దర్శనమిస్తున్న దుకాణ సముదాయ భవన నిర్మాణాలు

## అంబేడ్కర్‌కు నివాళి

మెట్టకూరు(యానాం), న్యూస్‌టుడే: మెట్టకూరులోరి ఆది ఆంధ్రపేటలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసి ఆదివారానికి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గ్రామస్థులు, పెద్దలు విగ్రహం వద్ద నివాళులర్పించారు. కోరుకొండ బాలకృష్ణ జెండాను ఎగురవేశారు. గ్రామపెద్దలు ఐ.పాపారావు, పొలిమారి సత్యనారాయణ, కోరుకొండ మాణిక్యాలరావు, ఎలిపే రామకృష్ణ, దడాల సూర్యనారాయణ, ఎస్సీ ఉద్యోగుల సంఘం ప్రతినిధి పాము సత్యనారాయణ, ప్రియదర్శిని మహిళామండలి సభ్యులు, మెట్టకూరు ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ సభ్యులు, యువజనసంఘం సభ్యులు పాల్గొన్నారు. అంబేడ్కర్ జయంతి, విగ్రహావిష్కరణ వేడుకలు ఈనెల 19న నిర్వహించనున్నట్లు కన్వీనర్ పాము సత్యనారాయణ తెలిపారు. అందులో భాగంగా 15 నుంచి 18 వరకు గ్రామంలో వివిధ స్థాయిల్లో విద్యార్థులు అంబేడ్కర్‌పై డ్రాయింగ్, వక్తృత్వ, వ్యాసరచన , యువతకు క్రికెట్, వాలీబాల్, మహిళలకు టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ ఛైర్స్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్థులు

## ఉత్కంఠభరితంగా క్రికెట్ పోటీలు

మెట్టకూరు(యానాం), న్యూస్‌టుడే: పుదుచ్చేరి మంత్రి మల్లాడి కృష్ణారావు పుట్టినరోజును పురస్కరించుకుని గ్రామంలోని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు ఉత్కంఠభరితంగా జరుగుతున్నాయి. 32 జట్లు రెండో రౌండ్‌కు చేరినట్లు నిర్వాహకుడు దత్తు తెలిపారు. మొత్తం 64 జట్లు యానాం, పరిసర ప్రాంతాల నుంచి పోటీల్లో పాల్గొంటున్నాయని, నాకౌట్ ప్రాతిపదికన మొదటి రౌండ్ జరిగిందని తెలిపారు. కాజులూరు మండలం పల్లిపాలెం, తాళ్లరేవు మండలం అరటికాయలంక జట్ల మధ్య రెండో రౌండ్ పోటీలను ఫస్ట్‌స్టెప్ ఫౌండేషన్ అధ్యక్షుడు చింతపల్లి ప్రసాదరెడ్డి ప్రారంభించారు. యానాం, ఆంధ్రా జట్లకు విడివిడిగా పోటీలు నిర్వహించి ఫైనల్స్ యానాం- ఆంధ్రా జట్ల మధ్య నిర్వహిస్తామని నిర్వాహకుడు దత్తు తెలిపారు. కార్యక్రమంలో పంతగడ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

**యానాం:** స్థానిక పాంచాలవారి వీధిలోని బాలయోగినగర్- శాలిపేట జంక్షన్‌లో ప్రధాన రహదారిపై వేగనిరోధకాలు వేయాలి. ఇవి లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కొత్తగా రోడ్డు నిర్మించినపుడు వీటిని వేస్తామన్న అధికారులు పట్టించుకోలేదు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలి.

సాక్షి
తేది : 14 MAY 2018

# ఘనంగా అంబేడ్కర్ విగ్రహ రజతోత్సవం

యానాం: మెట్టకూరు ఆదియాంధ్రపేట గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుకొండ బాలకృష్ణ జెండా ఆవిష్కరణ చేశారు. ఐ.పాపారావు, పొలిమారి సత్యనారాయణలు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతం అంబేడ్కర్ సేవలను కొనియాడారు. ఈ నెల 19న జయంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కోరుకొండ మాణిక్యాలరావు, ఎలిపే రామకృష్ణ, దడాల సూర్యనారాయణ, వడ్డి విజయభాస్కర్, పి.సత్యనారాయణ పాల్గొన్నారు

## హోరాహోరీగా నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్



క్రికెట్ మ్యాచ్ సందర్భంగా క్రీడాకారులు పరిచయం చేసుకుంటున్న దృశ్యం

యానాం: నియోజకవర్గపరిధిలోని మెట్టకూరు ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్‌లో జరుగుతున్న వెయిట్ టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ హోరాహోరీగా సాగుతోంది. గత 8 రోజులుగా జిల్లాపరిసర ప్రాంతాలనుంచి వచ్చిన సుమారు 70జట్లు ఈ టోర్నమెంట్‌లో తలపడుతున్నాయి. ఇప్పటికే 64 మ్యాచ్‌లు పూర్తయ్యాయని నిర్వాహకులు ఆదివారం తెలిపారు. కాకినాడ, అమలాపురం, మురమళ్ల, ముమ్మిడివరం, తాళ్లరేవు, కోరంగి తదితర ప్రాంతాలనుంచి క్రికెట్ జట్లు వచ్చాయని అన్నారు. 10 ఓవర్ల పరిమిత ఓవర్ల క్రికెట్ టోర్నమెంట్‌ను మంత్రి మల్లాడి కృష్ణారావు 54వ పుట్టినరోజును పురస్కరించుకుని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ఫస్ట్ స్టెప్ ఫౌండేషన్ ఆర్థిక సహకారం**

నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్‌కు స్పాన్సర్స్‌లో ఒకరైన ఫస్ట్ స్టెప్ ఫౌండేషన్ చైర్మన్ సీహెచ్ ప్రసాదరెడ్డి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను నిర్వాహకులు హైస్కూల్ గ్రౌండ్‌లో ఘనంగా సత్కరించారు. నిర్వాహకులు కమిడి దత్తు ప్రసాద్, దడాల శ్రీను, పోతుల జయదీప్,పంతగడ సుమన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## శివమ్ బాత్ వద్ద సేదతీరుతున్న పర్యాటకులు



శివమ్‌బాత్ వద్ద నీటిలో ఆడుతూ గడుపుతున్న చిన్నారులు

యానాం: భానుడి భగ..భగల మధ్య వేసవితాపంతో యానాం వస్తున్న పర్యాటకులు స్థానిక శివమ్‌బాత్ వద్ద సేదతీరుతూ ఎంతో ఉపశమనాన్ని పొందుతున్నారు. వేసవి సెలవులు కావడంతో పలువురు పర్యాటకులు స్థానిక రాజీవ్ రివర్ బీచ్‌కు పోటెత్తుతున్నారు. దూరప్రాంతాలనుంచి సైతం అధికంగా కార్లుపైన, వివిధ వాహనాలతో తరలివస్తుండటంతో సాయంత్రమయ్యేసరికి ఆ ప్రాంతమంతా సందడిగా మారుతుంది. పిల్లలు, పెద్దలు అధికసంఖ్యలో తరలిస్తున్నారు. ముఖ్యంగా బీచ్‌కు ఆకర్షణగా నిలుస్తున్న శివమ్ బాత్ వద్ద పడే సన్నటి నీటిచినుకులతో స్నానం చేస్తూ పిల్లలకు సేదదీరడం ఆదివారం కనిపిస్తుంది. ఆవిధంగా అంతా ఆహ్లాదకరంగా గడుపుతున్నారు.

14 MAY 2018

## 19న అంబేడ్కర్ జయంతిసభ

యానాం,మే13,ప్రభాతవార్త:

యానాం మెట్టకూరులోని ఆదిఆంధ్రపేట గ్రామంలో ఈనెల 19న రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 127వ జయంతి కార్యక్రమాన్నినిర్వహించ నున్నట్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాము సత్యనారాయణ తెలిపారు.ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఆదిఆంధ్రపేట గ్రామపెద్దలు, ఉద్యోగులు, యూత్ సభ్యులు, మహిళామండలిసభ్యులు గ్రామంలో సమావేశమై అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు .జయంతి సందర్భంగా గ్రామస్థులకు, విద్యార్థులకు వివిధరకాల ఆటల పోటీలతో పాటుచిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ, ముగ్గులపోటీలను నిర్వహించనున్నట్టు తెలిపారు.ఆయా పోటీలలో గెలుపొందిన విజేతలకు జయంతి సభలో బహుమతులను అందించనున్నట్టు తెలిపారు.జయంతి కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మంచినీటి సదుపాయం కల్పించాలి

యానాం,మే13,ప్రభాతవార్త:

యానాంలో ప్రభుత్వకార్యాలయాల సముదాయ భవనమైన మినీ సివిల్‌స్టేషన్ ప్రాంగణంలో ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని మంచినీటి సదుపాయంఏర్పాటు చేసేవిధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ ఆయా కార్యాలయాలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం తక్షణమే మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు.మినీ సివిల్‌స్టేషన్‌లో మంచినీటి సదుపాయం లేక ఆయా గ్రామాల నుంచి కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు.ఎండతీవ్రత అధికంగా ఉంటున్న నేపథ్యంలో మినీ సివిల్‌స్టేషన్‌లో మంచినీటికి ప్రజలు అవస్థలు పడుతున్నారని పేర్కొంటున్నారు.మంచినీటి సదుపాయం ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## 19న నవోదయ ప్రవేశపరీక్షకు ఏర్పాట్లు

యానాం,మే13,ప్రభాతవార్త:

యానాం మెట్టకూరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో 9వ తరగతిలో ప్రవేశానికి గాను ఈనెల 19న నిర్వహించే ప్రవేశపరీక్షకు సంబంధించిఅన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆ విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ బి.పి.రాజు తెలిపారు.ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.తమ విద్యాలయంలో మొత్తం19 సీట్లకుగాను యానాం ప్రాంతంలోని ఆయా పాఠశాలలకు చెందిన 70 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు.ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి 1గంట వరకు విద్యాలయంలో పరీక్ష జరుగుతుందన్నారు. అభ్యర్థులందరూ విధిగా ఉదయం 9 గంటలలోపు పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని కోరారు. హాల్‌టిక్కెట్ డౌన్‌లోడ్‌కానివారు, అలాగే ఇతర వివరములకు విద్యాలయం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

14 MAY 2018

## మెట్టకూరులో అంబేద్కర్ రజతోత్సవ వేడుకలు



**యానాం ప్రభన్యూస్ :** మెట్టకూరు ఆదియంధ్రపేట లోడా.బిఆర్అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేసి 25ఏళ్ళ పూర్తి యిన సందర్భంగా ఆదివారం రజతోత్సవ వేడుకలను నిర్వహించారు. కొరుకొండ బాలకృష్ణ ఐపాపారావు, పొలిమారి సత్యనారాయణ కోరుకొండ మాణిక్యాల రావు, రామకృష్ణ సూర్యనారాయమ, వడ్డి విజయ భాస్కర్ ,తదితరులుపాల్గొని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలాలు వేసి నివాలర్పించారు.